www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -22 మంగళవారం 22 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# పరస్పర లబ్ధికి పెద్దపీట

## మోడీ నివాసంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చర్చలు

- ఇరుదేశాల ప్రజల సంక్షేమంపైదృష్టి
- ఈ ఏడాదిలో ట్రంప్ భారత్ పర్యటన
- భారతీయ వస్త్రధారణలో వాన్స్ ముగ్గురు పిల్లలు
- త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం
- అక్షరధామ్ సందర్శించిన వాన్స్ కుటుంబం
- క్రాఫ్ట్ ఎంపోరియంలో స్థానికఉత్పత్తుల కొనుగోలు
- నేడు జైపూర్కు జేడీ వాన్స్ఫ్యామిలీ...
- అటునుంచి ఆగ్రాకు పయనం



న్యూఢిల్లీ:ఏప్రిల్21ప్రజావినికిడి: ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ సోమవారమిక్కడి తన అధికారిక నివాసంలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు నేతలు వాణిజ్యం. రక్షణ టెక్నాలజీతో పాటుగా ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదిలో భారత్లో ఆయన పర్యటన కోసం తాము ఎదురు చూస్తున్నట్లు ప్రధాని తెలిపారు. "ప్రధాని మోడీ, అమెరికా ఉపాధ్యక్షుడు ద్వైపాక్షిక సహకారానికి చెందిన సలు ప్రాంతాల్లో పురోగతిని సానుకూలంగా సమీక్షించారు. ఉభయ దేశాల ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టిన పరస్పరం లబ్ధి చేకూర్చే భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న సంప్రదింపుల్లో కీలకమైన పురోగతిని వారు స్వాగతించారు' అనిప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే ఇంధనం, రక్షణ, వ్యూహాత్మక సాంకేతికలు, తదితర రంగాల్లో సహకారాన్ని పెంచుకునేందుకు నిరంతరాయంగా ప్రయత్నాలు చేయాలనే నిర్ణయానికి ఉభయులు చేరుకున్నారు.

మిగతాది 2లో...

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



- రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత
- వాటికన్లోని తన నివాసంలో సోమవారం ఉదయం తుదిశ్వాస
- గత కొంతకాలంగా శ్వాసకోశ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న పోప్
- మృతిని అధికారికంగా ధ్రువీకరించిన వాటికన్ వర్గాలు
- మరణానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ సందేశం ఇచ్చిన పోప్
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం




2లో

రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది గౌరవించే క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7:35 గంటలకు వాటికన్లోని తన నివాసమైన కాసా శాంటా మార్టాలో ఆయన తుది శ్వాస విడిచినట్లు వాటికన్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి.గత కొంతకాలంగా పోప్ ఫ్రాన్సిస్ శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యుమోనియా, కిడ్నీ సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ కారణంగా ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేరి 38 రోజుల పాటు చికిత్స పొంది, గత నెలలోనే డిశ్చార్జ్ అయ్యారు. అర్జెంటీనాలో జన్మించిన ఆయన, దక్షిణ అమెరికా నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ప్రజల పోప్గా పేరుగాంచిన ఆయన, సామాజిక అంశాలపై తన గళం వినిపించేవారు.

# 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించండి



2లో

- రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ
- అంబేద్కర్, రోహిత్ వేముల ఎదుర్కొన్న వివక్ష మరెవరూ ఎదుర్కోకూడదన్న రాహుల్ గాంధీ
- రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రికి కూడా లేఖ రాసిన రాహుల్ గాంధీ

# ఒసాకా ఎక్స్పోలో తెలంగాణ పెవిలియన్

## : పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు



- ఒసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం పర్యటన
- ఎక్స్పోలో తెలంగాణ పెవిలియన్ను ప్రారంభించిన సీఎం రేవంత్, శ్రీధర్ బాబు.

హైదరాబాద్,,ఏప్రిల్21ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

మిగతా 2లో...

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

## 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి




హైదరాబాద్,,ఏప్రిల్21ప్రజావినికిడి:
తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. మిగతాది 2లో...

# త్వరలో 30వేల ఉద్యోగాలు

- యువత ఉపాధి కోసం మూడంచెలవ్యూహం
- 100 పైగా కంపెనీల్లో5వేల ఉద్యోగావకాశాలు
- మెగా జాబ్మేళాలో డిప్యూటీ సిఎం భట్టి



# హైకోర్టులో కేటీఆర్కు భారీ ఊరట..!


- రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారంటూ కేటీఆర్ ఆరోపణ
- కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేసు నమోదు
- ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉట్నూరు పోలీసులు




హైదరాబాద్,,ఏప్రిల్21ప్రజావినికిడి: తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఊరట లభించింది. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉట్నూరు పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్ను న్యాయస్థానం కొట్టివేసింది. కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు 2024 సెప్టెంబర్లో ఉట్నూరు పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది.మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందని ఉట్నూరులో జరిగిన ఒక సభలో కేటీఆర్ ఆరోపణలు చేశారు. దేశంలో రాబోయే ఎన్నికల నిధుల కోసం మూసీ ప్రాజెక్టును రిజర్వ్ బ్యాంక్లా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించేలా నిరాధారమైన ఆరోపణలు చేసిన కేటీఆర్పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసును హైకోర్టు తాజాగా కొట్టివేసింది.

# జార్ఖండ్లో ఎన్కౌంటర్

## 8మంది మావోయిస్టుల మృతి




ఝూర?ండ్ లోని బొకారో జిల్లాలో లాల్పానియా ప్రాంతం లోని లుగు పర్వత పాదాల వద్ద సోమవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం ఎనిమిది మంది న క్సల్స్ హతం కాగా వీరిలో మావోయిస్టు కీలక నేత ప్రయాంగ్ మాంఝీ కూడా ఉన్నాడు . మాంఝీపై జాతీయ దర్యాప్తు సంస్థ రూ. కో టి రివార్డును ఇప్పటికే ప్రకటించింది. ప్రయా గ్ మాంఝీని అలియాస్ వివేక్, పుచన, నాగ మాంఝీ , కరన్, లెతర అనే పేర్లతో కూడా పి లుస్తారు. ఈ ఎన్కౌంటర్లో చనిపోయిన ఎనిమిది మందిలో స్పెషల్ ఏరియా కమిటీ సభ్యు డు అరవింద్ యాదవ్ అలియాస్ అవినాష్, జోనల్ కమిటీ సభ్యుడు సహేబ్రమ్ మాంఝీ అలియాస్ రాహుల్ మాంఝీ, మహేష్ మాం ఝీ అలియాస్ మోటా, తాలు, రంజు మాంఝీ, గంగారామ్ , మహేష్ అనే మావోయిస్టులు ఉన్నారు. వీరిపై రూ. 10 లక్షల వంతున రివార్డులు ఉన్నాయి. అరవింద్ యాదవ్పై రూ.25 లక్షలు, సహేబ్రమ్ మాంఝీపై రూ.10 లక్షలు, అవార్డులు ఉన్నాయి.

మిగతాది 2లో...

# ఏప్రిల్ 23న పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

## పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు.వి. ఐ.ఎ.ఎస్.

## -అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మనమిత్ర), లీప్ యాప్ లలో రిజల్ట్స్

**కర్నూలు** ఏప్రిల్21ప్రజావినికిడి:
మార్చి 2025 SSC పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరియు ఓపెన్ స్కూల్ పదో తరగతి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు 23-04-2025న ఉదయం 10.00 గంటలకు విడుదల చేయనున్నాం. అభ్యర్థుల ఫలితాలు https://bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ వెబ్ సైట్లు, 'మన మిత్ర' (వాట్సాప్), LEAP మొబైల్ యాప్ లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాట్సాప్ లో 9552300009 నంబర్‌కు »Hi అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై %బూజ% పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల PDF కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. %బాజూూా% మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించారు

# పరస్పర లబ్ధికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి)
పరస్పర ప్రయోజనం కలిగించే పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను నేతలిద్దరూ పంచుకున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ ఏడాదిలో భారత్ సందర్శించను న్నారు. అయితే ఎప్పుడు వచ్చేది ఇంకా నిర్ధారించలేదు. ట్రంప్ విధించిన సుంకాలు అంతర్జాతీయ వాణిజ్యానికి దారితీయడం, ఆ తర్వాత సుంకాల విధింపుపై ఆయన 90 రోజుల విరామం ప్రకటించిన నేపథ్యంలో భారత్కు అమెరికా అధ్యక్షుడి ప్రకటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. కుటుంబ సభ్యుల సమక్షంలో ద్వైపాక్షిక చర్చలు అమెరికా ఉపాధ్యక్షుడు భార్య ఉష, ఆయన ముగ్గురు పిల్లల సమక్షంలో మోడీ, వాన్స్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగడం విశేషం. ప్రధాని మోడీ ఐదుగురికి డిన్నర్ ఇచ్చారు. అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వా భారత్లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని పాలమ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. వాస్తో పాటుగా భారతసంతతికి చెందిన ఆయనసతీమణి ఉష ముగ్గురు పిల్లలు ఎవాన్(7), వివేక్ (4), మీరాబెల్ (3) ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణన్ స్వాగతం పలికారు.భారతీయ సంప్రదాయ వస్త్రాల్లో విమానం నుంచి దిగివస్తున్న తమ సంతా నంలో అందరిక న్నా వయస్సులో చిన్నదైన మీరాబెల్ను వాన్స్ ఎత్తుకొని మరీ కిందకు తీసుకువచ్చారు. ఎవాన్ వివేక్ నీలం, పసుపు రంగు కుర్తాలను ధరించ గా, మీరాబెల్ అనార్కలి సయిల్ సూటిలో కనిపిం చింది. ఈ సందర్భంగా ముగ్గురు పిల్లలతో కేంద్ర మంత్రి కరచాల నం చేశారు. భారత త్రివిధ దళాల నుంచి అమెరికా ఉపాధ్యక్షుడు గౌరవ వందనం స్వీకరించారు. పటిష్టమైన భద్రత మధ్య అమెరికా ఉపాధ్యక్షుడు కుటుంబ సమేతంగా బస చేసే నిమిత్తం అత్యంత విలాసవంతమైన ఐటీసీ మౌర్య షెరబాన్ హోటలకు చేరుకున్నారు.

# 'రోహిత్ వేముల' చట్టాన్నిరూపొందించండి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్ధాంతరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు.
ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

# నేడుఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా స!షషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజి తరువాయి)
హింసాత్మక కేసులు వీరిపై ఉన్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడైన ప్రయాగ్ మాంఝీ ముఖ్యంగా ప్రశాంత్ హిల్స్ కేంద్రంగా తన కార్యకలాపాలు నిర్వహించేవాడు. ధనాబాద్ జిల్లా తుండీ పోలీస్ స్టేషన్ పరిధి లోని దల్‌బుద అతడి స్వగ్రామం. ఝూర?ండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో దాదాపు 100 దాడుల్లో ప్రయాగ్ మాంఝీ హస్తం ఉంది. ఒక్క గిరిధి జిల్లా లోనే ఇతడిపై 50 కేసులతోపాటు, రూ. కోటి రివార్డ్ ఉంది. ఝూర?ండ్‌లో అత్యధిక రివార్డ్ ఉన్న రెండో మావోయిస్టు ఇతడే. ఇతడు పరస్నాథ్ ప్రాంతంలో కి ప్రవేశించినట్టు సమాచారం అందడంతో పోలీసులు వేగులను అప్రమత్తం చేశారు. కొన్నాళ్ల క్రితం అతడిని చూడటంతో రూఢి చేసుకున్నారు. సోమవారం తెల్లవారుజామున సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. వీరికి లుగు హిల్స్ వద్ద మావోయిస్టులు ఎదురుపడటంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. ఆ తర్వాత కొద్ది సేపటికి మావోలు అడవుల్లోకి పారిపోయారు. మొత్తం 8 మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు.వీరిలో ప్రయాగ్ ఉన్నట్టు గుర్తించారు. తాజా ఆపరేషన్‌లో ఎస్ఎల్ఆర్ , 3 ఇన్సాస్ రైఫిళు ,, ఏకే సీరీస్ రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, ఎనిమిది నాటు తుపాకీలు, పిస్టోలు, వంటి భారీ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. 209 కమాండ్ బెటాలియన్ ఫర్ రిసల్యూట్ యాక్షన్ (కోబ్రా) , ఝూర?ండ్ పోలీసులు పాల్గొన్నారు. ఈ భారీ ఎన్‌కౌంటర్‌తో ఉత్తర ఛోటానాగ్‌పూర్ రీజియన్‌లో మొత్తం మావోయిస్టు స్క్వాడ్‌లు తుడిచిపెట్టుకుపోయినట్టేనని ఝూర?ండ్ డిజిపి అనురాగ్ గుప్తా వెల్లడించారు. ఇంకా చాయిబాసా రీజియన్‌లో మాత్రం మావోయిస్టులు ఉన్నారని, ఆ రీజియన్‌లోని సరందా ఏరియలో సిఆర్‌పిఎఫ్ దళాలతోపాటు అన్ని దళాలను మోహరింప చేశామని చెప్పారు. మరో 1520 రోజుల్లో మావోయిస్టు దళాలను పూర్తిగా నిర్మూలించాలన్నదే తమ లక్ష్యంగా చెప్పారు. చాయ్‌బాసా రీజియన్ లోని మావోయిస్టులు లొంగిపోవాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఝూర?ండ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

న్యూఢిల్లీ ,ఏప్రిల్21ప్రజావినికిడి:
వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెరటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెరటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.
పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# త్వరలో 30వేల ఉద్యోగాలు

/మధిర: కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లా, మధిర రెడ్డి గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో మెగా జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత పది సంవత్సరాలుగా పాలకులు యువతను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి జాబ్ క్యాలండర్ విడుదల చేశామని అన్నారు. మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతోందని అన్నారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్‌లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళజాతి సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు



రూ.9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం కింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ.. జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైనా చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

(మొదటి పేజి తరువాయి)
తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్‌పోలోని భారత పెవిలియన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఒసాకా ఎక్స్‌పో వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన ప్రభుత్వం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను ఉత్పత్తి కేంద్రంగా



మార్చుకోండి" అంటూ జపాన్ కంపెనీలను సీఎం సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ, జపాన్ మధ్య చారిత్రక స్నేహ బంధాన్ని బలమైన భాగస్వామ్యంగా మార్చుకుందామని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తున్నామని, ఇది పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి టోక్యో, ఒసాకా నగరాల అనుభవాలు స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను పెంచుతుందని అన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వైభవం, పర్యాటక ఆకర్షణలు, పారిశ్రామిక ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. ఈ వేదిక ద్వారా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



# లక్ష దాటేసిన బంగారం ధర

ఏప్రిల్21ప్రజావినికిడి: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ఇవాళ ఆల్ టైం హై కి చేరింది. అంతర్జాతీయంగా అమెరికా-చైనా సుంకాల ఉద్రిక్తతల మధ్య బంగారం ధర లక్ష రూపాయల మార్క్ చేరుకుంది. డాలర్ బలహీనం కావడం కూడా బంగారం రేటు పెరుగుదలకు దారి తీసింది. ఢిల్లీలో బంగారం ధర పది గ్రాములకు రూ.1 లక్ష రూపాయల దగ్గరకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సోమవారం 10 గ్రాములకు రూ.99,800గా ఉంది. దీనికి 3శాతం జీఎస్టీ కలిపితే పది గ్రాముల గోల్డ్ ధర అక్షరాలా.. ఒక లక్షా 2వేల 794(1,02,794). శుక్రవారం 10 గ్రాముల ధర రూ.98,150 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితులే బంగారం పెరుగుదలకు కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.అటు, 99.5% స్వచ్ఛమైన బంగారం కూడా గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. మునుపటి మార్కెట్ ముగింపులో 10 గ్రాములకు రూ.97,700 కాగా, ఇవాళ 10 గ్రాములకు రూ.99,300 కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. కాగా, ఈ సంవత్సరం ప్రారంభం నుండి, బంగారం ధర రూ.20,850 పెరిగింది. ఇది గత సంవత్సరం ముగింపు నుండి 10 గ్రాములకు 26.41% పెరుగుదలను నమోదు చేసింది. బంగారంతో పాటు, ఇవాళ వెండి ధరలు కూడా పెరిగాయి. కిలోకు రూ.500 పెరిగి రూ.98,500కి చేరుకున్నాయి. శుక్రవారం కిలోకు రూ.98,000 వద్ద వెండి రేటు ఉంది.ఇక, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో, జూన్ డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,621 పెరిగి, (1.7 శాతం) 10 గ్రాములకు రూ.96,875 కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో, స్పాట్ గోల్డ్ కూడా వార్తల్లో నిలిచింది. ఔన్సుకు 3,397.18 రికార్డు గరిష్టానికి చేరుకుంది. తరువాత ఔన్సుకు %ఖూణ% 3,393.49కి కొద్దిగా తగ్గింది. ప్రపంచ స్థాయిలో, బంగారం ఫ్యూచర్స్ మొదటిసారిగా గణనీయమైన 3,400 పరిమితిని అధిగమించడం విశేషం.ఇక హైదరాబాద్ మార్కెట్లో ఇవాళ ధరలు చూస్తే 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు 94,660గా ఉంది. అదే, 22 క్యారెట్ల బంగారం ధర అయితే, 90, 150 ఉంది. విజయవాడలో కూడా ఇవే ధరలు ఉన్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

మంగళవారం 22 ఏప్రిల్ 2025

# ఐఎన్ టిఎస్ ఓ పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ చైతన్య గడ్డి అన్నారం బ్రాంచ్ విద్యార్థులు..

### ఏ పోటీ పరీక్షల్లో చూసిన శ్రీ చైతన్య విద్యార్థులే ముందుంటారు.: ఏ,జీ,ఎం సతీష్




**ప్రజావినికిడి,(దిల్సుక్ నగర్):** 199 మందికి 199 మంది 100% ప్రతిభ కనబరిచిన ఏకైక ఘనత అది కేవలం శ్రీ చైతన్యకే సాధ్యం ప్రథమ స్థానంలో =1 ద్వితీయ స్థానంలో =3తృతీయ స్థానంలో ముగ్గరు=2 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను సాధించారు. గడ్డి అన్నారం శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ -2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ పరీక్షలో మొత్తం 199 మంది విద్యార్థులు పాల్గొనగా మొత్తం 199 మంది విద్యార్థులు 100కు 100% విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ విజయ వేడుక సందర్భంగా ఏ,జీ,ఎం సతీష్ గారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ అన్ని పోటీ పరీక్షల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులే ముందుంటారని ప్రథమ ద్వితీయ అదేవిధంగా తృతీయ బహుమతులను పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందించారు. విద్యార్థులు తమ ప్రతిభతో మిగతా వారికి అన్ని పరీక్షల్లోనూ మార్గదర్శకులు అవుతారని పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ రేఖ తెలిపారు. ఈ విజయోత్సవ సభలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి అకాడమీ కో ఆర్డినేటర్లు జితేందర్,కామేశ్వరి డీన్ రామశర్మ,సి బ్యాచ్ ఇంచార్జ్ సురేందర్ ఇతర ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

# సోషల్ మీడియా, ఏఐ పై జర్నలిస్టులంతా అప్రమత్తంగా ఉండాలి

**- త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు - అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ**
**- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ / ఏప్రిల్21ప్రజావినికిడి:
మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల జర్నలిస్టులంతా అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు




ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.


ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, ఫైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

### తీర్మానాలు

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది.
- సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది.
- టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.
- ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

# జూన్ 2 నాటికి భూభారతి

**పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం -వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు**
**-రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ఏప్రిల్21ప్రజావినికిడి:
భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి గారు తెలిపారు. జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమాశంలో క ఎమ్మెల్యే బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సోనియా రాహుల్ లపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు సరైనవి కావు

### : బట్టె రాజ్ కుమార్



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఏప్రిల్ 21**
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్లో చేర్చడాన్ని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ రాహుల్ గాంధీ పేర్లను చేర్చి కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వాళ్ల ఆనవాళ్లు లేకుండా చేయాలనే ప్రయత్నంలో భాగంగానే కేసుల పేరుతో వేధిస్తుందని అన్నారు. మోడీ ఇచ్చినటువంటి హామీలు అమలు చేయట్లేదు ఆవైఫల్యాలను రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రస్తావిస్తున్నారు అనే కారణంతో కక్ష కట్టారని తీవ్రస్థాయిలో వారు వ్యతిరేకించారు.

# 1995-1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సోమవారం రోజు వనస్థలిపురం ప్రశాంతి విద్యానికేతన్ 1995-1996 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం హస్తినపురం లోని ఒక హెూటల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఆత్మీయ సమావేశంలో అప్పటి మధుర స్మృతులు నేమారు వేసుకోవడం జరిగింది. ఇన్ని సంవత్సరాల తర్వాత ఇలా ఒకరికొకరు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రారెడ్డి,పార్వతి,లక్ష్మీ,నాగభూషణం,సబితా,శంకర్ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా, రాహుల్ గాంధీ హయాం నుండే మహిళల రిజర్వేషన్ల పోరాటం..

### హనుమంత్ రావ్..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
ఇందిరా,రాహుల్ గాంధీ హయాం నుండే మహిళల రిజర్వేషన్ల పోరాటం ఆనాటి నుండే వస్తున్నాయని మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత్ రావ్ అన్నారు. హైదరాబాద్ కాచిగూడ అభినందన్ హెూటల్ లో జాతీయ బీసీ మహిళా జేఏసీ సమావేశాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ మహిళా సంఘం జేఏసి ఛైర్మెన్ మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో బీసీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత్ రావ్, మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంత్ రావ్ మాట్లాడుతూ,బీసీల 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని మహిళా బిల్లులో 33 శాతం బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలు ఐక్యంగా ఉంటేనే బీసీ బిల్లు సాధ్యం అవుతుందని అన్నారు. మహిళలంతా కలసి ఢిల్లీలో ఎప్పుడైతే ధర్నా చేపడుతారో అప్పుడే అమలుకు నోచుకుంటాయని హితవు పలికారు. మహిళల రిజర్వేషన్లకై మహిళలు పోరాడితేనే సాధ్యం అవుతాయని తేల్చి చెప్పారు. అనంతరం మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ,బీసీలు చైతన్యవంతులై అధికారంలోకి వస్తే తమ పీఠాలు కదిలిపోతాయనే భయంతో కొన్ని కులాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. చైతన్యంతోనే హక్కులను సాధించుకోవాలని, ప్రజాక్షేత్రంలో పాలకులను నిలదీయాలని తేల్చి చెప్పారు. చట్టసభల్లో మహిళలకు,బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,మహిళా బిల్లులో 33 శాతం బీసీ మహిళలకు సబ్ కోటా విధించాలని డిమాండ్ చేశారు. మహిళలు డిల్లీ పాలకుల మెడలు వంచి రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీవీ రాజు,తేజు,విజయ లక్ష్మి, కోలా జనార్దన్, మేక పోతుల నరేందర్ గౌడ్,నంద గోపాల్, శ్రీనివాస్,సుజాత, మంజు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ గా ఎస్. స్వాతి రెడ్డి..

**ఆదిలాబాద్ కు బదిలీ అయిన సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి..**
**జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మికి వీడ్కోలు పలికిన న్యాయవాదులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా సేవలు అందిస్తున్న సీఎం రాజలక్ష్మి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సిద్దిపేట నుండి సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ స్వాతి రెడ్డి బదిలీపై వచ్చారు. జడ్జ్ రాజ్యలక్ష్మి ఆదిలాబాద్ కు బదిలీ అయినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి కి కంచి లీగల్ అసోసియేట్ ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ తదితర జూనియర్ అడ్వకేట్స్ వీడుకోలు పలికారు. పూల బొకేతో ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,న్యాయవాదులు లక్ష్మణ్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ హయాంలోనే రోడ్లకు పెద్దపీట..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రూ.కోటి రూపాయలతో బైపాస్ రోడ్డు నుంచి కస్తూర్బా హాస్టల్ వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**



(కొత్తూరు):ఏప్రిల్ 21 ప్రజావినికిడి
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మున్సిపాలిటీలలో రోడ్లకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం కొత్తూరు మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.1కోటి రూపాయలతో బైపాస్ నుండి కస్తూర్బా హాస్టల్ వరకు సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్ సోమ్లా నాయక్ తో కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అభివృద్ధి పనులు సకాలంలో పూర్తీ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ జగన్,జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపిటిసి బ్యాగరీ యాదయ్య, ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి,శివ గౌడ్,ఆనంద్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకమర్రి నరసింహ,చింత సాయి తేజేశ్వర్,పాశం కృష్ణ,గాలిగాని యాదయ్య,తుప్పర బాలరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి..

**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి వినతి పత్రం ఇచ్చిన నందిగామ మండల నాయకులు..**



ప్రజావినికిడి (నందిగామ):ఁమండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం.శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి,దేపల్లె కుమార్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,చించేటి కృష్ణ గౌడ్,తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలపాలి..






**ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):**
జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
వట్టినాగులపల్లి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రచారం చేయాలన్నారు.


# ఎసిబికి చిక్కిన మున్సిపల్ డిఇఇ, ఇద్దరు వర్క్ ఇన్స్పెక్టర్లు




మేడ్చల్ ఏప్రిల్21ప్రజావినికిడి:
ఎంబి రికార్డు చేసేందుకు కాంట్రాక్టర్ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఈఈ) సుదర్శనం రఘుతో పాటు ఇద్దరు ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లను ఎసిబి అధికారులు అదుపులో తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎసిబి డిఎస్పి ఆనంద్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం%ౌ% నాగారం మున్సిపల్ పరిధిలో సిసి రోడ్డు పనులు చేపట్టేందుకు ఓ కాంట్రాక్టు టెండర్ ద్వారా రూ.11 లక్షల విలువ చేసే పనులు దక్కించుకున్నాడు. సకాలంలో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం డిఈఈని సంప్రదించాడు. చేసిన పనులకు బిల్లు చెల్లించేందుకు జిఎస్టి ఇతర పన్నులు పోను రూ.8.50 లక్షలకు డిఈఈ ఎంబి రికార్డు చేయాల్సిన ఉంది. ఇందుకు ఆయన కాంట్రాక్టర్ నుంచి రూ.1.37 లక్షలు (16 శాతం) లంచం డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని కాంట్రాక్టర్ ప్రాధేయపడటంతో రూ.1.30 లక్షలు ఇవాల్సిందేనని డిఈఈ చెప్పాడు.దీంతో బాధితుడు ఏసిబి అధికారులకు సమాచారం ఇచ్చాడు కాంట్రాక్టర్ డిఈఈని కలిసేందుకు సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాడు. మొదటి విడతగా రూ.లక్ష ఇవ్వబోగా వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్కు ఇవ్వాలని డిఇఇ చెప్పాడు. కాంట్రాక్టర్ సురేష్ను కలువగా అతను మరో వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్కు ఇవ్వాల్సిందిగా సూచించాడు. దీంతో డిఈఈకి ఇవ్వాల్సిన రూ.లక్ష నగదును వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్ కాంట్రాక్టర్ నుంచి తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం డిఈఈ సుదర్శనం రఘు, ఔట్ సోర్సింగ్లో ఇర్క్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వి.రాకేష్, వి.సురేష్లను అదుపులోకి తీసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని ఇంజనీరింగ్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. విచారణ అనంతరం డిఈఈ, వర్క్ ఇన్స్పెక్టర్లను ఎసిబి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచి రిమాండ్కు తరలించారు.

# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

**కెసిఆర్కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా : ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా -ఎమ్మెల్సీ కవిత వెల్లడి**



ఖమ్మం,ఏప్రిల్21ప్రజావినికిడి: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు.1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు-పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు-ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# హైదరాబాద్లో దారుణం

**భర్తను కరెంట్ షాక్తో చంపిన భార్య**

హైదరాబాద్ఏప్రిల్21ప్రజావినికిడి: హైదరాబాద్లో దారుణం చోటుచేసుకుంది. భర్తతో విసిగిపోయిన భార్య కరెంట్ షాక్ ఇచ్చి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని పూడ్చి పెట్టింది. నేరం నుంచి తప్పించు కునేందుకు ప్లాన్ చేసింది. కానీ, బంధువులు అనుమానంతో వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. కొన్నాళ్లుగా విడిగా ఉంటున్నారు. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను లేకుండా చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది. ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపేశారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మూడ్రోజులు మద్యం షాపుల మూసివేత




హైదరాబాద్,ఏప్రిల్21ప్రజావినికిడి: : నగరంలోని మందుబాబులకు ఇది షాకింగ్ న్యూస్. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకూ మద్యం అమ్మకాలు బంద్అయ్యాయి. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు-, క్లబ్లు మూసి వేయాలని పోలీసులు అదేశాలు జారీ చేశారు. తిరిగి బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న మద్యం అమ్మకాలు.. శుక్రవారం ఆగిపోనున్నాయి. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ కారణం మళ్లీ అన్ని మద్యం షాపులు బంద్ అవుతాయి.

# నిషేధిత ఇ- సిగరెట్లు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్,ఏప్రిల్21ప్రజావినికిడి: విద్యా సంస్థల సమీపాల్లో నిషేధిత ఈ-సిగరెట్లు-, వేప్స్ విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో , హైదరాబాద్ సిటీ- పోలీసులతో కలిసి అరెస్ట్ చేసింది. ఈ ముఠా చిన్నారులు, యువతపై లక్ష్యంగా ఈ ఉత్పత్తులను విక్రయిస్తోంది. సాదిక్ లలాని, అనిల్ లలాని అనే సోదరులు, నాంపల్లి ప్రాంతంలో నివసిస్తూ, ఆయ గ్రూప్ ద్వారా 500 మందికి పైగా సభ్యులకు ఈ ఉత్పత్తులను ఆన్లైన్లో ప్రామోట్ చేసి విక్రయించేవారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా కొత్త స్టాక్ వచ్చినప్పుడల్లా ప్రకటనలు పెట్టేవారు. వినియోగదారులు వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు వాలెట్, బ్యాంక్ మార్గాల్లో డబ్బులు పంపించేవారు. ఈ ముఠాకు న్యూఢిల్లీలోని అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు సరఫరాదారులుగా పనిచేస్తున్నారు. భారీ మొత్తాల కోసం హవాలా మార్గాలు కూడా ఉపయోగించేవారు. ర్యాపిడో, ఉబర్, ఉ÷ఉఈ ద్వారా డెలివరీ చేసేవారు. చదువుతున్న 13 మంది మైనర్లు ఈ ముఠా ఖాతాదారులుగా గుర్తించబడ్డారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. అలాగే, 400 మందికి పైగా వినియోగదారులు ట్రాన్సాక్షన్ల ద్వారా గుర్తించబడ్డారు. 7 కార్టన్ బాక్సుల్లో 1217 పీస్లు స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 25 లక్షలు. అదనంగా రూ.18,440, 225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఊఈఅ-2019, ఈక్షిఅ-2003, జువెనైల్ జస్టిస్ యాక్ట్-2015 క్రింద కేసు నమోదు అయింది. డిటిడిసి, ఉబర్, ర్యాపిడోలపై కూడా నిర్లక్ష్యానికి సంబంధించి చర్యలు తీసుకోనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# అసలును పోలిన నకిలీ నోట్లు

## అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ



న్యూఢిల్లీఏప్రిల్21ప్రజావినికిడి:

దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు- అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

--------------------

# అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

## రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు

ఏలూరు,ఏప్రిల్21ప్రజావినికిడి:అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకంయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు..

---------------------

# తమిళనాట మారుతున్న సమీకరణాలు

## విజయ్ పార్టీ టివికె ఎన్‌డిఎలో చేరుతుందన్న ప్రచారం



చెన్నై,ఏప్రిల్21ప్రజావినికిడి:

తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార-ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు- ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ-వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ-వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరతే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు- సమాచారం. మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఎపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## 8మంది మావోయిస్టుల మృతి

రాంచీఏప్రిల్21ప్రజావినికిడి::జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

## సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా -హెచ్చరికలను పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ,ఏప్రిల్21ప్రజావినికిడి:

నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా.. వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తు న్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుం టున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ది అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు



దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది. . దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు. వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు అందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోంది. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చవుతోంది.

# మృత్యు మార్గంగా మారిన హైవే

## అతి వేగమే కారణంగా ప్రమాదాలు




కర్నూలు,ఏప్రిల్21ప్రజావినికిడి:

కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. ప్రమాద కారణం ఇదే. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

## ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక -మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

రాజమహేంద్రవరం,ఏప్రిల్21ప్రజావినికిడి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా



వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాఫర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30లోగా మొదలుపెట్టేలా సీఎం చంద్రబాబు ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి నిమ్మల తెలిపారు.

# సాకర్ స్టార్ మెస్సీ నుంచి మోహన్ లాల్ కు అపురూపమైన కానుక





ప్రముఖ నటుడు మోహన్ లాల్ తన అభిమాన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సీ నుంచి ప్రత్యేక కానుక అందుకున్నారు. మెస్సీ సంతకం చేసిన జెర్సీని అందుకున్నట్లు 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని మోహన్ లాల్ తెలిపారు. "ఇలాంటి మధుర క్షణాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. వీటిని నేను ఆస్వాదిస్తున్నా. జెర్సీపై మెస్సీ నా పేరును రాసి పంపారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఆనందంతో నిండిపోయింది. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది ఎంతో ప్రత్యేకం. నా స్నేహితులు రాజీవ్, రాజేశ్ వల్లే ఇది సాధ్యమైంది. వారికి నా ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు.

# సముద్రంతో నీల్ 'డ్రాగన్'..
# డేంజరస్ ఎలివేషన్స్!



కెజీఎఫ్, సలార్ లాంటి మాస్ మాసివ్ యాక్షన్ ఫిల్మ్స్ తర్వాత ప్రశాంత్ నీల్ ఇప్పుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి రూపొందిస్తున్న 'డ్రాగన్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన ఓ ఫొటో ఈ అంచనాలను మరింత పెంచేసింది. సముద్ర తీరంలో ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ చర్చిస్తున్న స్టిల్ ఒకటే సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. ఇక ఆ ఫొటో వెనుక ఉన్న మూడ్, మిస్టరీ... అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఫొటో చూస్తే ఖచ్చితంగా ఇదేదో సీన్ ప్రిపరేషన్ అయ్యే క్షణం అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా, సముద్రం అద్దంగా నిలిచేలా బీచ్‌పై మాస్ డైరెక్టర్ నీల్ ఎన్టీఆర్ ఇద్దరూ మాట్లాడుకుంటున్నా స్టిల్లో... ఏదో బలమైన సన్నివేశాన్ని సూచిస్తుంది. ఫ్యాన్స్ మాత్రం ఇది ఓ కీలక యాక్షన్ సీన్ కంటే ముందు ప్లానింగ్ కావచ్చని చెబుతున్నారు. నీల్ సినిమాల్లో సముద్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది.'సముద్రం అంటే డైరెక్టర్ నీల్ కు చాలా ఫాంటసీ అని %ఖ+ఫీ% లోనే చూపించాడు.. హీరో ఎలివేషన్స్ ను అందులో సముద్రంతో పోల్చడం బాగా హైలెట్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ డ్రాగన్ లో కూడా ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇదంతా చూస్తుంటే.. ప్రశాంత్ నీల్ సముద్రాన్ని ఎలివేషన్ వెపన్ గా ఉపయోగించడంలో మాస్టర్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు మంగళూరులో ఓ భారీ పోర్ట్ సెట్‌ను ఈ సినిమా కోసం సిద్ధం చేసినట్లు సమాచారం. అంటే సముద్రాన్ని కేవలం బ్యాక్ డ్రాప్‌గానే కాకుండా, కథలో కీలక అంశంగా చూపించే ఛాన్స్ ఉంది. కంటే డేంజరస్ ఎలివేషన్స్ ఇచ్చేలా ఉన్నట్లు అర్థమవుతుంది. కథలో వాస్తవతను మిక్స్ చేస్తూ విజువల్‌గా విభిన్న అనుభూతిని అందించడంలో ఆయనకు సాటి లేరు. ఇక ఎన్టీఆర్ హీరోగా నటిస్తుండటం.. ఆయన యాక్షన్ ప్రెజెన్స్.. ఎమోషనల్ డెప్త్ కలిగిన కథతో మిక్స్ చేస్తే.. డ్రాగన్ భారీ స్థాయిలో పేలే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. మ్యూజిక్‌కు కెజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ పని చేస్తున్నారు. ఈ సినిమా 2026 సమ్మర్‌లో పాన్ ఇండియా విడుదల కానుంది. ఇందులో రుక్మిణి వసంత కథానాయికగా నటించనుండగా, తెలుగు సినిమా చరిత్రలో మరిచిపోలేని యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఆలోచనతో టీమ్ పని చేస్తోంది.

# అందుకే హిట్3 చేశా



%కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ప్రస్తుతం టాలీవుడ్ లోకి ఎంటరై ఇక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. హిట్3 సినిమాతో శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానుంది. నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించింది. %హిట్ యూనివర్స్ లో భాగంగా శైలేష్ కొలను ఇప్పటికే రెండు సినిమాలు తీసి ఆ రెండు సినిమాలతో మంచి హిట్స్ అందుకున్నాడు. ఇప్పుడు మూడో సినిమాను నాని హీరోగా చేస్తున్నాడు. ఆ సినిమాలో శ్రీనిధి శెట్టి నానికి జోడీగా కనిపించనుంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొనగా హిట్3 మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా శ్రీనిధి శెట్టి పలు ఇంటర్వ్యూల్లో పాల్గొని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తోంది. ఈ సందర్భంగా అసలు తాను హిట్3 సినిమా చేయడానికి గల కారణాన్ని తెలిపింది. హిట్3 స్క్రిప్ట్ తన వద్దకు వెళ్లగానే అస్సలు ఏ మాత్రం ఆలోచించకుండా ఓకే చేశానని, నాని అంటే ఓ బ్రాండ్ అని, ఆయన సినిమాల్లో నటించే ఛాన్స్ వచ్చినప్పుడు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా వెంటనే ఒప్పుకోవాలని నానికి నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్స్ ఇచ్చింది శ్రీనిధి. హిట్3లో శ్రీనిధి, నాని భార్య పాత్రలో కనిపించనుంది. అయితే ఇప్పటివరకు తన పాత్రకు సంబంధించిన వివరాలేమీ పెద్దగా బయటకు రాలేదని, సినిమాలో తనది ఎంతో స్ట్రాంగ్ క్యారెక్టర్ అని, ఈ సినిమా చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని శ్రీనిధి శెట్టి తెలిపింది. అర్జున్ సర్కార్ గా నాని తన కెరీర్లోనే మొదటిసారి పోలీస్ గా కనిపించనున్నాడు. ఆల్రెడీ హిట్3 పై మంచి బజ్ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఓవర్సీస్ లో హిట్3 ప్రీ సేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా, టికెట్లు బాగా అమ్ముడయ్యాయి. ఒక్క రోజులోనే హిట్3 75 వేల డాలర్లు కలెక్ట్ చేయడం చూస్తుంటే సినిమా తక్కువ టైమ్ లోనే వన్ మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరడం ఖాయమనిపిస్తోంది. ఇప్పటికే నాని ఖాతాలో ఎన్నో వన్ మిలియన్ డాలర్ సినిమాలున్న విషయం తెలిసిందే. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో వరుస హిట్లు అందుకున్న నాని ఈ సినిమాతో కూడా హిట్ అందుకుని తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేస్తాడేమో చూడాలి.

# రామాయణం: ఎట్టకేలకు రావణుడి ఎంట్రీ



భారతీయ పురాణేతిహాసం రామాయణం కథతో తెరకెక్కించిన ఆదిపురుష్‌డిజాస్టర్ అయ్యాక, మళ్లీ అదే కథతో సినిమా తీస్తూ నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు నితీష్ తివారీ. దంగల్ లాంటి ఇండస్ట్రీ సెన్సేషనల్ హిట్ ని ఇచ్చిన నితీష్ ఇలాంటి ప్రయత్నం చేస్తుండడం, అతడితో రణబీర్ కపూర్ లాంటి స్టార్ కలవడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలేర్పడ్డాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తుండగా, సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తోంది. ఇందులో దిగ్గజ తారలు కీలక పాత్రల్లో నటిస్తుండడంతో సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. అయితే రామాయణంలో అత్యంత కీలక పాత్ర అయిన రావణాసురుడిగా కేజీఎఫ్ స్టార్ యష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. చాలా కాలంగా ప్రధాన విలన్ రావణాసురుడి పాత్రపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని ప్రచారం సాగుతున్నా, అందులో ఎలాంటి నిజం లేదని తాజాగా స్పష్టత వచ్చింది. కేజీఎఫ్ యష్ పై ప్రారంభంలో కేవలం ఫోటోషూట్ మాత్రమే చేసారు. ఆ తర్వాత అతడు ఎలాంటి సన్నివేశాల్లోను నటించలేదు. ఎట్టకేలకు యష్ చిత్రబృందంతో చేరబోతున్నారని తెలుస్తోంది. మరో వారంలో ముంబైలో రామాయణం పార్ట్ 1 షూటింగ్‌లో యష్ పాల్గొనబోతున్నాడు. రావణుడి పాత్రపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు. ఈ పౌరాణిక ఇతిహాసంతో తన ప్రయాణానికి శుభారంభం కోసం యష్ మొదట ఉజ్జయినిలోని శ్రీ మహాకాళేశ్వర్ ఆలయాన్ని సందర్శించి దైవిక ఆశీర్వాదం పొందుతాడని తెలుస్తోంది. ఏదైనా కొత్త సినిమా షూటింగ్ ప్రారంభిస్తుంటే యష్ కచ్చితంగా దేవాలయాలను సందర్శిస్తాడు. రావణాసురుడు మహాదేవ్ భక్తుడు కాబట్టి యష్ తప్పనిసరిగా ఆలయాన్ని సందర్శించి దైవం ఆశీస్సులు తీసుకుంటాడు. ఈ సినిమా కోసం ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ నమిత్ మల్హోత్రాతో కలిసి యష్ మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ భారీ పెట్టుబడులు పెడుతోంది. యష్ ఈ ఫ్రాంఛైజీకి సహనిర్మాతగా కొనసాగుతున్నారు. ఎట్టకేలకు ఏప్రిల్ చివరి నుండి తన సన్నివేశాల చిత్రీకరణను ప్రారంభించనున్నాడు. మరోవైపు యష్ నటించిన టాక్సిక్ 19 మార్చి 2026న విడుదలవుతుందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. కన్నడం, ఇంగ్లీష్ లో తెరకెక్కించిన ఈ సినిమాని దక్షిణాది అన్ని భాషలు సహా హిందీలోను అత్యంత భారీగా విడుదల చేయనున్నారు. ఎమోషనల్ కంటెంట్ తో సినిమాలు అందించే అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది అందరినీ నవ్వించే సినిమా
**: సంపూర్ణేష్ బాబు**




సంపూర్ణేష్‌బాబు హీరోగా నటించిన 'సోదరా' సినిమా విడుదలకు సిద్ధమైంది. మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ టీం మీడియాతో ముచ్చటించింది. సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ.. 'సోదరా' సినిమా అందరినీ నవ్విస్తుందని చెప్పాడు. ఇది కుటుంబంలోని అన్నదమ్ముల కథ అని, ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఏడిపిస్తుందని కూడా చెప్పారు. సినిమా చూస్తుంటే నిజ జీవితంలో జరిగిన ఘటనలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నాడు. ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎంత ఉంటుందో, ఎమోషన్ కూడా అంతే ఉంటుందని సంపూ తెలిపాడు. ఫ్యామిలీ మొత్తం ఎంచక్కా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని వివరించాడు. 'ఎ' సినిమాలో ఉపేంద్ర లాంటి పాత్ర చేయాలని ఉందని సంపూర్ణేష్ చెప్పుకొచ్చాడు. ఈ మూవీలో నటిస్తున్న మరో నటుడు సంజోష్ మాట్లాడుతూ.. సంపూర్ణేష్‌తో కలిసి బ్రదర్‌లా నటించడం చాలా సంతోషంగా ఉందన్నాడు. అన్నదమ్ముల మధ్య తలెత్తే మనస్పర్థలను ఈ సినిమా ఎత్తి చూపిస్తుందని పేర్కొన్నాడు. ప్రతి ఒక్కరినీ ఇది టచ్ చేస్తుందన్నారు. ఈ మూవీ చూస్తే అన్నదమ్ముల బంధాలు మరింత బలపడతాయని చెప్పారు. నేటి తరం ప్రేక్షకులకు తగ్గట్టుగా ఎమోషన్‌తోపాటు కామెడీని కూడా మిక్స్ చేసి చూపిస్తున్నట్టు సంజోష్ వివరించాడు.

# అర్జున్ S/O వైజయంతి సినిమాకు
# ఆడియన్స్ రివ్యూస్ అద్భుతంగా ఉన్నాయి
**: డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి..!!**



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము ఏం ఎచీవ్ చేస్తామని అనుకున్నామో, అది ఈ సినిమాతో సాధించాం. ఆడియన్స్ ప్రతి సీక్వెన్స్ బాగుందని చెప్తుంటే చాలా హ్యాపీగా అనిపించింది. క్లైమాక్స్ గూస్ బంప్స్ అంటున్నారు. అలాంటి క్లైమాక్స్ ని ఒప్పుకున్నా కళ్యాణ్ రామ్ కు థాంక్యూ. ఆయన నమ్మకపోతే ఈ సినిమా లేదు. పృథ్వి, శ్రీకాంత్ కు థాంక్యూ. విజయశాంతి మేడం చాలా కష్టపడ్డారు. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. మా ఫైట్ మా ఫైట్ మార్ట్ మాస్టర్స్ అద్భుతంగా యాక్షన్ డిజైన్ చేశారు. అజనీష్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ చాలా బాగా చేశారు. మా ఎడిటర్ తమ్మిరాజు మొదట్నుంచి సపోర్ట్ చేశారు. సినిమాకి ఆడియన్స్ రివ్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ఆడియన్స్ కి సినిమా చాలా బాగా నచ్చింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా థాంక్యూ' అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613